సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం । 22 । డిసెంబర్ । 2022



ధాన్యం కొనుగోళ్లు పరిశీలన 8లో



మాతాశిశు మరణాల రేటు తగ్గించేందుకు కృషి
• డీఎంహెచ్‌వో జమాల్ బాషా 8లో

సదుపాయాలు సద్వినియోగం చేసుకోండి 8లో



న్యూస్‌రీల్

నేటి నుంచి గిరి విజ్ఞాన సంబరాలు

చింతపల్లిరూరల్: స్థానిక బాలుర ఆశ్రమ పాఠశాలలో గురువారం గిరి విజ్ఞాన సంబరాలు నిర్వహించనున్నట్లు హెచ్‌ఎం సాగిన రామరాజ్ పడాల్ తెలిపారు. చింతపల్లి, కొయ్యూరు, గూడెంకొత్తవీధి మండలాలకు సంబంధించి ఇక్కడ సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రదర్శనలో మెరుగైన ప్రతిభ కనబరిచిన వారికి గుర్తింపు పత్రాలు అందజేస్తామని ఆయన వివరించారు.

కేసుల్లో పట్టుబడిన వాహనాలకు 27న వేలం

అడ్డతీగల: వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈనెల 27న స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద వేలం వేయనున్నట్లు సీఐ వై.రాంబాబు తెలిపారు. అడ్డతీగల, రాజవొమ్మంగి, జెడ్డంగి, మారేడుమిల్లి, గంగవరం పోలీస్‌స్టేషన్ల పరిధిలో సారా, అక్రమ మద్యం రవాణా తదితర కేసుల్లో పట్టుబడిన 15 వాహనాలను ఈ వేలంలో ఉంచనున్నామన్నారు. 27వ తేదీ ఉదయం అడ్డతీగల పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు వేలం ప్రారంభిస్తామని తెలిపారు. వేలంలో పాల్గొన దలిచిన అభ్యర్థులు వారి ఆధార్‌కార్డు వెంట తీసుకురావాలన్నారు. ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. వేలంలో వాహనాన్ని దక్కించుకున్న వారు పాడిన మొత్తం సొమ్ముని వెంటనే 18 శాతం జీఎస్‌టీ కలిపి చెల్లించవలసి ఉంటుందన్నారు. వివరాలకు 9440900769, 9440900768 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

ఏడు ఎకరాల్లో గంజాయి తోటలు ధ్వంసం



గంజాయి తోటలను ధ్వంసం చేస్తున్న సీఐ దేముడుబాబు, పోలీసులు

డుంబ్రిగుడ: మండలంలోని లైగండ పంచాయతీలో గిరిజనులు సాగు చేపట్టిన గంజాయి పంటను అరకు సీఐ దేముడుబాబు ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం ధ్వంసం చేశారు. డ్రోన్ కెమెరాతో గుర్తించిన ఏడు ఎకరాల్లో గంజాయి తోటలను నరికి తగులబెట్టారు. మహిళా పోలీసు ఉషశ్రీ, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు ఈ ఆపరేషన్ చేపట్టినట్టు సీఐ తెలిపారు.

అడ్డతీగలలో త్వరలో మహిళా మార్ట్

భవనాన్ని పరిశీలించిన పీవో, సబ్ కలెక్టర్



అడ్డతీగలలోని మహిళా మార్ట్ భవనాన్ని పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే

అడ్డతీగల: అడ్డతీగలలో మహిళా మార్ట్ నిర్వహణకు నిర్ణయించిన భవనాన్ని ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్‌కలెక్టర్ శుభం బన్సల్ బుధవారం పరిశీలించారు. సెర్ప్ రంపచోడవరం ఏపీడీ శ్రీనివాస్, ఏపీఎం దుర్గాప్రసాద్, ఎంపీడీవో వివేక్‌తో కలసి మహిళా మార్ట్ నిర్దేశిత భవనాన్ని పరిశీలించారు. అతి త్వరలో మహిళా మార్ట్‌ని ప్రారంభించి నిత్యావసర సరుకులు సరసమైన ధరలకు ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఐటీడీఏ పీవో తెలిపారు.

పంప్ షెడ్డు దగ్ధం

రూ.60 వేల ఆస్తి నష్టం



దోనెలపాలెంలో బూడిదైన విద్యుత్ పంప్ షెడ్డు

రాజవొమ్మంగి: మండలంలోని గడుఓకుర్తి శివారు దోనెపాలెం గ్రామంలో బుధవారం సంభవించిన అగ్నిప్రమాదంలో విద్యుత్ పంప్ షెడ్డు దగ్ధమైంది. రూ.60 వేల ఆస్తినష్టం సంభవించింది. గ్రామంలోని దాని లక్ష్మయ్య పొలంలోని విద్యుత్ పంప్ షెడ్డు (తాటాకు) కాలి బూడిద అయ్యింది. విద్యుత్ మీటర్, సర్వీస్ వైర్లు, మోటారు, పంప్‌సెట్టు తదితర సామగ్రి దగ్ధమయ్యాయి. ఆస్తి నష్టం రూ. 60 వేలు ఉండవచ్చని సర్పంచ్ సవిరెల చంద్రుడు తెలిపారు. విద్యుత్ మోటారు వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఈ ప్రమాదం సంభవించిందని ఆయన వివరించారు.

సీఎం జగన్ ఆదివాసీల పక్షపాతి

- పాడేరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి
- ఘనంగా సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు
- వాడవాడలా సేవా కార్యక్రమాలు



పాడేరు క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బర్త్‌డే కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పార్టీ పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు

సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను వాడవాడలా అట్టహాసంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు సేవా కార్యక్రమాలు చేపట్టారు. రక్తదాన శిబిరం నిర్వహించారు.

సాక్షి,పాడేరు: ఆదివాసీల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తూ వారి సంక్షేమానికి సముచిత స్థానం కల్పించారని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. ఆయన 50వ పుట్టిన రోజు వేడుకలను బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రమైన పాడేరు పట్టణంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగాయి. మోదకొండమ్మతల్లికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేరిట ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నరసింగరావు, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని, మళ్లీమళ్లీ సీఎంగా కొనసాగాలని కాంక్షిస్తూ అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం బర్త్‌డే కేక్‌ను కట్ చేసి,అందరికి పంచిపెట్టారు. సీఎంకు వారంతా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పాడేరులోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి చేరుకున్న ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పార్టీ పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు,డాక్టర్ నర్సింగరావు రోగులను పరామర్శించారు.ఆస్పత్రి ఇన్‌చార్జి డాక్టర్ కృష్ణారావుతో కలిసి, రోగులందరికి పాలు, రొట్టెలు పంపిణీ చేసి,సేవా కార్యక్రమం నిర్వహించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో జగనన్న పచ్చతోరణం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి,జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర,పార్టీ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు,డాక్టర్ నరసింగరావు,డీఎఫ్‌వో వినోద్‌కుమార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గిరిజనులతో పాటు,రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారన్నారు. అన్ని ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలన్ని అర్హులైన పేదలకు అందుతున్నాయని పేర్కొన్నారు.జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ సీఎం జగన్ నాయకత్వంలో తాను తోటి గిరిజనుల సంక్షేమానికి కృషి చేస్తుండడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంట అన్ని వర్గాల గిరిజనులు ఉన్నారని,మహానేత డాక్టర్ వైఎస్సార్ మరణాంతరం ఆయన ఆశయాల సాధన లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి అధ్యక్షురాలు సరస్వతి,పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు,ఎంపీటీసీలు గిడ్డి విజయలక్ష్మి,చల్లా చిట్టమ్మ,కూంతురు నరసింహమూర్తి,సర్పంచ్‌లు వంతాల రాంబాబు,వంతాల సీతమ్మ,మాజీ ఎంపీపీ సీదరి మంగ్లన్నదొర,మాజీ సర్పంచ్ కన్నాపాత్రుడు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు శివరాత్రి నాగేశ్వరరావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లకే రామసత్యవతి, గోపి తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు భోజనం

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు శివరాత్రి నాగేశ్వరరావు గుడివాడలోని అనాథ చిన్నారులకు భోజనం అందించారు. నవజీవన్ పేదపిల్లల హస్టల్‌లోని పేదలు, అనాథ చిన్నారులకు బిరియాని, చికెన్ వంటకాలతో రుచికరమైన మధ్యాహ్న భోజనం పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యులు లకే రామకృష్ణపాత్రుడు, కూంతురు నరసింహమూర్తి, కాడెలి ఉప సర్పంచ్ పసుపుల సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

జగన్ పాలనలోనే గిరిజనాభివృద్ధి: ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సమగ్ర గిరిజనాభివృద్ధి జరుగుతోందని ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు అన్నారు.మండలంలోని లింగాపుట్టు గ్రామంలో సీఎం బర్త్‌డే కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. 35మంది వృద్ధులకు రగ్గులు, గిరిజన యువకులకు 15 వాలీబాల్ కిట్లను ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు,పాడేరు ఎంపీపీ ఎస్.రత్నకుమారిలు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ ఎస్‌వీవీ రమణమూర్తి, యువజన విభాగం డివిజన్, పాడేరు పట్టణ అధ్యక్షుడు కిముడు విశ్వ, పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటేశ్వరనాయుడు, మాజీ మండల అధ్యక్షుడు కూడా సింహాచలం,ఎంపీటీసీ సుబ్బమ్మ పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి: అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ రూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని పద్మాపురం పంచాయతీ యండపల్లి వలసలో వైఎస్సార్ సీపీ నాయకులు యాసిన్, అరకులోయలో మాజీ సర్పంచ్ పాంగి చిన్నారావు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. యండపల్లివలసలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. పేద మహిళలు 300 మందికి చీరలు పంపిణీ చేశారు. అరకులోయలో మాజీ సర్పంచ్ చిన్నారావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. కేక్‌కట్ చేసి పంచారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి విజయ్, ఎంపీపీ ఉషారాణి, జెడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోషిణి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సోమేశ్వరి, వైస్ ఎంపీపీ రామన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారమేష్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తినా కుమార్, ,సర్పంచ్ సుస్మిత, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ,మాజీ ఎంపీపీ అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పేదల మనసు గెలిచిన నేత: ఎమ్మెల్యే ధనలక్ష్మి, జీసీసీ చైర్‌పర్సన్ స్వాతిరాణి

రంపచోడవరం: పేదలు మనసు గెలిచిన నేత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, జీసీసీ చైర్‌పర్సన్ స్వాతిరాణి అన్నారు. సీఎం పుట్టినరోజు వేడుకలను రంపచోడవరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, జీసీసీ చైర్‌పర్సన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో కలిసి పది కేజీల కేక్‌ను కట్ చేశారు. అనంతరం పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జీసీసీ చైర్‌పర్సన్ స్వాతిరాణి మాట్లాడారు. రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు కర్రి పాపారాయుడు, ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, సర్పంచ్ మంగా బొజ్జయ్య, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, పండా కుమారి, ఎంపీటీసీలు కుంజ వంశీ, సాయిబాబాదొర, బి.మంగమ్మ, తుర్రం వెంకటేశ్వర్లుదొర, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ లాలీ, పార్టీ మండల కన్వీనర్ జల్లేపల్లి రామన్నదొర పాల్గొన్నారు.



యండపల్లివలసలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ,పార్టీ శ్రేణులు



లింగాపుట్టులో రగ్గులు పంపిణీ చేస్తున్న ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు,ఎంపీపీ రత్నకుమారి తదితరులు



రంపచోడవరం ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, జీసీసీ చైర్ పర్సన్ శోభ స్వాతిరాణి



పాడేరులో పాలు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర



అరకులోయలో ర్యాలీ చేస్తున్న నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ నేతలు



గుడివాడలోని అనాథ ఆశ్రమంలో మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



లింగాపుట్టులో వాలీబాల్ కిట్లు పంపిణీ చేస్తున్న సతక బుల్లిబాబు,ఎంపీపీ రత్నకుమారి

సమర్థవంతంగా ఓటర్ల జాబితా ప్రక్రియ

- పారదర్శకంగా లేకుంటే చర్యలు
- ఎలక్టోరల్ పరిశీలకుడు బాబు



మాట్లాడుతున్న ఎలక్టోరల్ పరిశీలకుడు బాబు

పాడేరు రూరల్: ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని, తొలగింపునకు గల కారణాలను సవివరంగా నమోదు చేయాలని ఎలక్టోరల్ పరిశీలకుడు ఎ.బాబు ఆదేశించారు. బుధవారం జిల్లాకు వచ్చిన ఆయన కలెక్టరేట్ కార్యాలయంలో ఓటర్ల జాబితా పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ వెయ్యి మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ బూత్‌లను గుర్తించి అదనపు పోలింగ్ బూత్‌లను ఏర్పాటుకు ప్రతిపాదించాలన్నారు. ఎన్నికల విధులు ఎటువంటి అవకతవలకు అవకాశం లేకుండా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రానికి సంబంధించిన వివరాలు కార్యాలయాలు, పోలింగ్ కేంద్రాల్లో తెలుగు భాషలో అందుబాటులో ఉంచాలని సూచించారు. దరఖాస్తుల తిరస్కరణకు గురైతే వాటి కారణాలు సవివరంగా నమోదు చేసి ఫిర్యాదుల వెబ్‌సైట్ ఎన్‌వీఎస్‌పీ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. కలెక్టర్ ద్వారా తమకు ఫిర్యాదు వస్తే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఏమైన లోపాలు ఉంటే చర్యలు తప్పవన్నారు. ఏఈఆర్‌వో, ఈఆర్‌వోలు ఆన్‌లైన్ అరఖాస్తులు సరిగ్గా పరిష్కరించలేదని గుర్తించామన్నారు. ఫిర్యాదుకు సంబంధించి బీఎల్వోకు పంపించి విచారణ చేయించాలన్నారు. వచ్చే నెల 7న కొత్త ఓటరు జాబితా ప్రకటించాల్సి ఉందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి ఆన్‌లైన్‌లో అరఖాస్తు చేసేవారు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే బీఎల్వోలు పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని పరిశీలించి అందుతున్న పౌరసేవలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పాలు, పౌష్టికాహార పంపిణీ వివరాలు తెలుసుకున్నారు. స్వీప్ నోడల్ అధికారి జె. శివ శ్రీనివాస్, పీవోలు గోపాలకృష్ణ, సూరజ్ గనోరే, పాడేరు, అరకుఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, సబ్ కలెక్టర్ అభిషేక్, రంపచోడవరం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి బి. దయానిధి పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

సిడ్బీ డిప్యూటీ ఎండీ సత్యవెంకటరావు



మాట్లాడుతున్న సిడ్బీ డిప్యూటీ ఎండీ సత్యవెంకటరావు

సాక్షి,పాడేరు: జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు నిరంతరం తగిన ప్రోత్సాహం అందిస్తామని, భారతీయ లఘు పరిశ్రమ అభివృద్ధి బ్యాంకు (సిడ్బీ) డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ వి.సత్యవెంకటరావు అన్నారు. చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సూక్ష్మపరిశ్రమల ప్రోత్సాహక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిడ్బీ ఆధ్వర్యంలో పరిశ్రమల ఏర్పాటుకు అన్ని విధాల సహకరిస్తామన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు బ్యాంకులు ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకుని,పరిశ్రమల ఏర్పాటు ద్వారా తోటి యువతకు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. జిల్లాలో చిన్న తరహ పరిశ్రమలు ఏర్పాటుకు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అభినందించారు.చిన్న తరహ పరిశ్రమలు,ఔత్సాహిక పరిశ్రమలు అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతి,యువకులు,ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వ ఉద్యోగాల కోసం చూడకుండా సొంతంగా పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. పరిశ్రమల స్థాపనలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రానున్న ఐదేళ్లలో 500 చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి, మూడు వేలమందికి ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఉన్నామన్నారు. జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పాలని ఆయన సూచించారు.కాఫీ, మిరియాల పంటల సాగు అధికంగా ఉందని, ఆయా పరిశ్రమలకు చర్యలు తీసుకోవాలని,అన్ని బ్యాంకుల ద్వారా గిరిజన యువతకు రుణాలు పంపిణీ చేయాలని ఆయన కోరారు. సిడ్బీ జనరల్ మేనేజర్ ప్రమోద్‌కుమార్ విజయ వాగియా మాట్లాడుతూ యువతీయువకులు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకుని ఉద్యోగులు ఇచ్చే స్థాయిలో స్వయం సమృద్ధి సాధించాలన్నారు.లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ రవితేజ మాట్లాడుతూ 50మంది లబ్ధిదారులకు చిన్నపరిశ్రమల ఏర్పాటుకు గాను రూ.1.25 కోట్ల మేర రుణాలు అందించామన్నారు.అనంతరం 11మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రూ.25లక్షల రుణాల చెక్కులను వారు పంపిణీ చేశారు. జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయ సంచాలకులు నవీన్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ మురళీ, సిడ్బీ ఏజీఎం శర్మ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ స్థాయిలో విద్యే లక్ష్యం

- పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి
- విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



ఇర్లపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి



కంఠభంసుగుడలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ,డీడీ కొండలరావు



పాడేరులో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి, చొక్కాకుల వెంకటరావు

సాక్షి, పాడేరు: కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్యను పేదలకు అందించే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు.తలారిసింగి గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో బుధవారం 8వతరగతి విద్యార్థినులకు ప్రభుత్వం అందుబాటులో తెచ్చిన ట్యాబ్‌లను జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర,పార్టీ నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు,ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నరసింగరావుతో ఆమె పంపిణీ చేశారు. సీఎం బర్త్‌డే కేక్‌ను కట్ చేశారు. బాలికలంతా సీఎంకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 8వతరగతి నుంచి సాంకేతిక విద్య కూడా అభివృద్ధి చెందేలా ట్యాబ్‌లను పంపిణీ చేయడం గర్వంగా ఉందన్నారు. డీఈవో డాక్టర్ రమేష్, ఎంఈవో సరస్వతి, ఎంపీటీసీ గిడ్డి విజయలక్ష్మి,సర్పంచ్ వంతాల సీతమ్మ పాల్గొన్నారు.

ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

రంపచోడవరం: ప్రభుత్వం అందిస్తున్న ఆధునిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలలోని ఇర్లపల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 16 పాఠశాలలకు చెందిన 830 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు మంజూరైనట్లు తెలిపారు. ముందుగా 180 మందికి ట్యాబ్‌లు అందజేయడం జరిగిందన్నారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, పార్టీ పరిశీలకుడు కర్రి పాపారాయుడు, డీడీ సీహెచ్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్‌బాబు, ఎంఈవో సత్యనారాయణదొర, హెచ్‌ఎం రాజేశ్వరి పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. కంఠభంసుగూడ ప్రభుత్వ గిరిజన సంక్షే ఆశ్రమ పాఠశాల ఆవరణలో బుధవారం యండపల్లివలస గురుకులం (బాలికలు)క్రీడా పాఠశాల, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ, పాఠశాలలకు చెందిన 180 మంది విద్యార్థులకు పాడేరు ఐటీడీఏ డీడీ కొండలరావుతో కలిసి ఆయన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎంఈవో భారతీరత్నం, ఏటీడబ్ల్యూవో మల్లికార్జునరావు, ఎంపీపీ ఉషారాణి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సోమేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారమేష్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తినకుమార్(శ్రీను), సర్పంచ్ దాసుబాబు, ఎంపీటీసీ భీమరాజు, శత్రుజ్ఞన్ పాల్గొన్నారు.

జీసీసీ పెట్రోల్ బంక్ ప్రారంభం



పెట్రోల్ బంక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతి రాణి

అడ్డతీగల: మండలంలోని భీముడుపాకలు వద్ద పునర్నిర్మించిన పెట్రోల్ బంక్‌ని బుధవారం ఆసంస్థ చైర్‌పర్సన్ శోభా స్వాతి రాణి, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ప్రారంభించారు. జీసీసీ ఆధ్వర్యంలో నడిచే ఈ పెట్రోల్ బంక్‌ను ఇటీవల ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ విభాగం అధికారులు రూ.2.20 కోట్లతో పునర్నిర్మించారు.పనులు పూర్తి కావడంతో జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతి రాణి, ఎమ్మెల్యే ధనలక్ష్మి ప్రారంభించి వాహనదారులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జీఎం జె.యాస్టన్, డీఎం జి.పార్వతీశ్వరావు, అడ్డతీగల, రాజవొమ్మంగి, మేనేజర్లు చంద్రశేఖర్, విజయలక్ష్మి, రాజారెడ్డి, కారు రాంబాబు, భీముడుపాకలు సర్పంచ్ జర్తా రామిరెడ్డి పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాలు దేశానికే ఆదర్శం

సచివాలయ భవన ప్రారంభోత్సవంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



జి.మాడుగులలో గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

జి.మాడుగుల: ప్రజల వద్దకే పాలన అందించాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నర్సింగరావు తెలిపారు. బుధవారం జి.మాడుగులలో రూ.40 లక్షలతో నిర్మించి గ్రామ సచివాలయ భవనాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజలు సమస్యలు వెన్వెంటనే పరిష్కారమవుతున్నాయన్నారు. ముందుగా సీఎం జగన్ జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, ఎంపీపీ కొర్రా పద్మ, ఎంపీడీవో లోహిత్ జయసాగర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎస్ రామకృష్ణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు కిముడు రాంబాబు, ఐసరం హనుమంతరావు, సీదరి కొండబాబు, చిలకమ్మ, కొర్రా రవిని, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మత్స్య కొండంనాయుడు, ఈవోపీఆర్డీ ఆర్.వి.ఎస్ రమేష్, పాడేరు ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ మత్స్యరాస గాయత్రి, ఏఎంసీ వైస్ చైర్మన్ బట్టి కొండబాబు పాల్గొన్నారు.

సదుపాయాలు సద్వినియోగం చేసుకోండి

రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే



ఏకలవ్య పాఠశాల స్టాక్‌రూం పరిశీలిస్తున్న పీఓ సూరజ్ గనోరే, సబ్‌కలెక్టర్ శుభం బన్సల్

రాజవొమ్మంగి: సీబీఎస్ఈ సిలబస్‌లో ఇంగ్లీష్ మీడియంలో విద్యనందిస్తున్న ఏకలవ్య పాఠశాలలోని అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే సూచించారు. బుధవారం ఆయన రాజవొమ్మంగిలో నూతనంగా ప్రారంభమైన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల (ఈఎంఆర్ఎస్)ను సబ్‌కలెక్టర్ శుభం బన్సల్‌తో కలిసి ఆయన సందర్శించారు. కొత్త భవనంలోకి వచ్చిన చేరిన 240 మంది పిల్లలతో సమావేశమయ్యారు. చదువులోనే కాకుండా క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు పొందవచ్చునన్నారు. భోజన వివరాలను తెలుసుకున్నారు. పాఠశాలలోని సైన్స్‌ల్యాబ్, డార్మిటరీ, క్లాసు రూంలు పరిసరాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. పాఠశాల ప్రాంగణానికి సంబంధించి నెలకొన్న స్థలవివాదంపై రెవెన్యూ అధికారులతో చర్చించానని, త్వరలోనే పాఠశాలకు ప్రహరీ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. క్లాసురూంలకు అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటు చేస్తామన్నారు. రూ.18 కోట్లతో పాఠశాల ప్రాంగణంలో జరుగుతన్న నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో బాపన్నదొర, ప్రిన్సిపాల్ ఎంవీ కృష్ణారావు, కాంట్రాక్టర్ రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పరిశీలన

దేవీపట్నం: మండలంలోని ఇందుకూరుపేటలో ధాన్యం కొనుగోళ్లను జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌వీఎస్ నందు బుధవారం పరిశీలించారు. నేరుగా ఆయన కల్లాల వద్దకు వెళ్లారు. తూకం, బ్యాగింగ్, నాణ్యత నిర్ధారణను ఆయన తనిఖీ చేశారు.శరభవరంలో రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై రైతులతో మాట్లాడారు. సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 11 రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇప్పటివరకూ 1356 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 165 మంది రైతుల వద్ద కొనుగోలు చేశామని చెప్పారు. ఇప్పటివరకూ రైతుల ఖాతాలకు రూ.72లక్షలు జమచేశామన్నారు. దేవీపట్నం మండలంలో మూడు రైతుభరోసా కేంద్రాల ద్వారా 1070.22 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు ఆయన వెల్లడించారు. అనంతరం ఇందుకూరుపేట ఆర్‌బీకేలో ఆయన సమీక్ష నిర్వహించారు. రంపచోడవరం ఏడీఏ విశ్వనాథచౌదరి, దేవీపట్నం, మారేడుమిల్లి, రంపచోడవరం ఏవోలు ఎస్. జెన్నీ, వెంకటేశ్వర్లు, కె. లక్ష్మణ్, సొసైటీ సీఈవో కె. పాపారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే గ్రామ స్వరాజ్యం సాధ్యం

సచివాలయాన్ని ప్రారంభించిన అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ రూరల్: గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యమైందని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలో పద్మపురం మేజర్ పంచాయతీ యండపల్లివలసలో సచివాలయం -2 నూతన భవనాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వానికి అనుగుణంగా సచివాలయ ఉద్యోగులందరూ కృషి చేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, ఎంపీపీ ఉషారాణి, సర్పంచ్ సుస్మిత, ఏఎంసీ చైర్మన్ రాజారమేష్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తినకుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సోమేశ్వరి, వైస్ ఎంపీపీ రామన్న, సర్పంచ్‌ల మండల ఫోరం అధ్యక్షుడు రమేష్, ఎంపీడీవో వెంకటేష్, ఏవో రాంబాబు, మండల మహిళా అధ్యక్షురాలు సుమిత్ర, నాయకులు పాల్గొన్నారు.

విశ్వంలో అతిపెద్ద పండగ క్రిస్మస్

జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



క్రిస్మస్ కేకు కట్ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

సాక్షి,పాడేరు: విశ్వవ్యాప్తంగా జరిగే అతి పెద్ద పండగ క్రిస్మస్ అని ఉమ్మడి విశాఖ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర తెలిపారు. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం స్థానిక కాఫీ అతిథి గృహంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మితో కలిసి ఆమె క్రిస్మస్ కేకు కట్ చేసి, క్రైస్తవ పెద్దలందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లాలో మైనారిటీ శాఖ తొలిసారిగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. క్రైస్తవ కుటుంబాల సంక్షేమానికి అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చింతపల్లిలో పాస్టర్ల విజ్ఞప్తి మేరకు క్రిస్టియన్లకు శ్మశానవాటికకు స్థలం కేటాయించామన్నారు. పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రార్థనా మందిరాల ఏర్పాటు, పాత చర్చిల అభివృద్ధి, సీసీరోడ్ల నిర్మాణాలకు గాను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అనంతరం బిషప్‌లు డాక్టర్ స్టీఫెన్, బి.ఈ.సంజీవ్‌కుమార్, దైవకృప, పాస్టర్లు జాన్‌ఫెడ్రిక్, బసువ, డేవిడ్‌రాజ్, వై.వి.రత్నం, బుల్లయ్య, పుష్పజోషఫ్ తదితరులంతా యేసుక్రీస్తు సందేశాన్ని అందించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవ పెద్దలను ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్‌లతోపాటు ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నరసింగరావు ఘనంగా సన్మానించారు. జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ఎం.ఎం.రహీమ్, సీనియర్ పాస్టర్ జవ్వాది బాబూరావు పాల్గొన్నారు.

24న వినియోగదారుల హక్కులపై అవగాహన



మాట్లాడుతున్న జేసీ శివశ్రీనివాస్

పాడేరు రూరల్: ఈ నెల 24న జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జేసీ జె. శివశ్రీనివాస్ తెలిపారు. బుధవారం పాడేరులోని తన కార్యాలయంలో వినియోగదారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ, సివిల్ సప్లయి, వైద్యారోగ్య శాఖ, ఫుడ్ సేఫ్టీ శాఖల ఆధ్వర్యంలో ప్రదర్శన స్టాళ్లు ఏర్పాటు చేయాలన్నారు. వినియోగదారుల హక్కులపై పట్టణంలో ర్యాలీ నిర్వహించి వినియోగదారులను చైతన్యవంతం చేయాలన్నారు. పౌర సరఫరాల శాఖ అధికారి ఆర్. శివప్రసాద్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టబాయ్, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బి. వేణుగోపాలరావు పాల్గొన్నారు.

మాతాశిశు మరణాల రేటు తగ్గించేందుకు కృషి

డీఎంహెచ్‌వో జమాల్ బాషా

పాడేరు రూరల్: మన్యంలో మాతాశిశు మరణాల నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ జమాల్ బాషా తెలిపారు. బుధవారం ఆయన పట్టణంలోని లోచలిపుట్టు అంగన్‌వాడీ కేంద్రంలో వ్యాధి నిరోధన టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. గర్భిణులకు, చిన్నారులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. లగిసపల్లి కేజీబీవీలో విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనారోగ్య లక్షణాలతో బాధపడుతున్న ఓ విద్యార్థినికి పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పాడేరు మలేరియా కార్యాలయాన్ని పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించి అందుబాటులో ఉండాలని, మూమెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. పాడేరు ఏడీఎంహెచ్‌వో డాక్టర్ కె. లీలాప్రసాద్, ఎపిడమిక్ సెల్ హెల్త్ సూపర్‌వైజర్ గుల్లేలి సింహాద్రి, జిల్లా టీబీ సూపర్‌వైజర్ కిరణ్ పాల్గొన్నారు.

సమస్యలు తెలిపేందుకు ఎప్పుడైనా రావచ్చు

రంపచోడవరం ఏఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా




రంపచోడవరం: గిరిజనులు సమస్యలు తెలిపేందుకు ఏ సమయంలోనైనా తన వద్దకు రావచ్చని రంపచోడవరం ఏఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా తెలిపారు. తన కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన మాట్లాడారు. ఏజెన్సీలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. పర్యాటకులు ఎక్కువగా వచ్చే శని, ఆదివారాల్లో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేస్తున్నామన్నారు. ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి ప్రమాదాలు వాటిల్లే ప్రాంతాల్లో బోర్డులు ఏర్పాటు, రోడ్డు మలుపుల్లో చేపట్టాల్సిన పనులపై చర్చిస్తామన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గిరిజనులకు మరింతా చేరువైందుకు కృషి చేస్తామన్నారు. పోలీసు ఉద్యోగాలకు జిల్లాలో 300 మంది గిరిజన నిరుద్యోగులను ఎంపిక చేసి 40 రోజులపాటు రంపచోడవరం వైటీసీలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. కార్యక్రమంలో సీఐ సురేష్‌బాబు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'సంక్షేమ' చిత్రం



హారిక



హారిక గీసిన చిత్రం

రాజవొమ్మంగి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ స్కూల్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థిని తోలాటి హారిక గీసిన చిత్రం ఆకట్టుకుంది. మధ్యలో జగన్ ఫొటో చుట్టూ ఆయన అమలు చేస్తున్న పథకాలకు చెందిన లోగోలతో చిత్రాన్ని రూపొందించింది. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

ఆహార కమిషన్ సభ్యుడికి అభినందన



కాంతారావును సన్మానిస్తున్న సర్పంచ్ రామకృష్ణ

గూడెంకొత్తవీధి: ఆహార కమిషన్ సభ్యుడిగా నియమితులైన బి.కాంతారావును బుధవారం జి.కె.వీధిలో దావనాపల్లి సర్పంచి కుందరి రామకృష్ణ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఏయూలో విద్యార్థి సంఘం నాయకుడిగా విద్యార్థుల సమస్యలపై అహర్నిశలూ పోరాడటంతోపాటు వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగంలో రాష్ట్ర కార్యదర్శిగా పార్టీని ముందుకు నడిపించడంలో కాంతారావు చూపిన చొరవను గుర్తించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పదవి కట్టబెట్టడం శుభపరిణామన్నారు.

ఏజెన్సీలో చలిగాలులు

సాక్షి, పాడేరు: ఏజెన్సీలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతుండటంతో చలిగాలులు విజృంభిస్తున్నాయి. బుధవారం ఉదయం 10 గంటల వరకు పొగమంచు దట్టంగా కురిసింది. అరకులోయ కేంద్ర కాఫీ బోర్డులో 9 డిగ్రీలు, చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానంలో 9.2 డిగ్రీలు, పాడేరు మండలం మినుములూరులో 11 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

సీఐఎస్ఎఫ్ డీజీ స్టీల్‌ప్లాంట్ సందర్శన



సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న సీఐఎస్ఎఫ్ డీజి వర్ధన్ సింగ్

ఉక్కునగరం: కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్) డైరెక్టర్ జనరల్ (డీజీ) షీల్ వర్ధన్ సింగ్ బుధవారం స్టీల్‌ప్లాంట్ సందర్శించారు. రాష్ట్రంలోని వివిధ యూనిట్ల సందర్శనలో భాగంగా ఉదయం స్టీల్‌ప్లాంట్ విచ్చేశారు. ఆయనకు సీఐఎస్ఎఫ్ యూనిట్ కమాండెంట్ అత్తార్ మహ్మద్ హనీఫ్ స్వాగతం పలికారు. సీఐఎస్ఎఫ్ కాంప్లెక్స్‌లో స్టీల్‌ప్లాంట్ యూనిట్ సిబ్బంది అందజేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా దర్బార్ హాలులో నిర్వహించిన సైనిక సమ్మేళనంలో ఆయన సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా సీఐఎస్ఎఫ్ బ్యారక్స్‌లో ఆయన మొక్కలు నాటారు. సాయంత్రం హిల్‌టాప్ గెస్ట్ హౌస్‌లో ఆయనను స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్, నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమాల్లో సీఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులు పలువురు పాల్గొన్నారు.

విద్యాలయాల్లో ఫలసాయం మొక్కలు



మొక్కలు నాటుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

అడ్డతీగల: జగనన్న పచ్చతోరణంలో భాగంగా ఫలసాయాన్ని ఇచ్చే మొక్కలను విద్యాలయాల్లో విస్తృతంగా నాటిస్తున్నట్లు అడ్డతీగల అటవీ క్షేత్రాధికారి డి.లలితకుమారి తెలిపారు. బుధవారం అటవీ సిబ్బంది దాకోడు గిరిజన సంక్షేమ ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. హెచ్‌ఎం దూరిపల్లి శ్రీనివాస్, సర్పంచ్ ఒండ్లోపు చిన్నదేవుడమ్మ పాల్గొన్నారు.

మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత



ముంచంగిపుట్టులో మొక్కలు నాటుతున్న ఎంపీపీ సీతమ్మ, అటవీ అధికారులు



పాడేరులో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

ముంచంగిపుట్టు: సమాజంలో మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. జగనన్న పచ్చతోరణంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల -1 ఆవరణలో మొక్కలు నాటారు. వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డి.చంద్రశేఖర్, ఎంపీడీవో కిరణ్‌కుమార్, సర్పంచ్‌లు సుభాష్‌చంద్ర, రమేష్, నరసింగరావు, ఎంపీటీసీ కమల, హెచ్‌ఎం లక్ష్మి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ నారాయణపడాల్, కార్తీక్, బీట్ ఆఫీసర్స్ శ్రీను, వెంకటపతిరాజు, సాయి, చరణ్, అనూష, రామారావు, టీఎం శివలక్ష్మి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

జి.మాడుగుల: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నాయకుడు మత్స్యరాస బాలరాజు, వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి తెలిపారు. స్థానిక ఆశ్రమోన్నత బాలుర పాఠశాల ఆవరణలో అటవీశాఖ సమకూర్చిన వంద మొక్కలు నాటారు. అటవీ శాఖ అధికారులు శ్రీరాములు, నాయుడు, జి.ధనేశ్వరి, మాధవి, సంధ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు లకే నర్సింహమూర్తి, చినమత్స్య కొండబాబు, చంద్రపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: అటవీశాఖ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాల ఆవరణలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ ఒడుగుల జ్యోతి, అటవీ క్షేత్రాధికారి అబ్బాయిదొర మొక్కలు నాటారు. స్థానిక గాంధీబొమ్మ సెంటర్లో వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నాయి. స్థానిక విద్యావనరుల కేంద్రంలో 8వ తరగతి విద్యార్థులకు ఎంఈవో తాతబ్బాయిదొర ట్యాబ్‌ల పంపిణీ చేశారు. పార్టీ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ ఒడుగుల జ్యోతి, వైస్ ఎంపీపీ చప్పా చంద్రరాణి, నాయకులు చీడిపల్లి అప్పారావు, అడపా కామేష్, శాంతకుమారి, గణజాల తాతారావు, చంద్రరావు పాల్గొన్నారు.



రాజవొమ్మంగి జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న దృశ్యం



జి.మాడుగులలో మొక్కలు నాటుతున్న మాజీ మంత్రి బాలరాజు, జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి

డైట్‌లో 23, 24 తేదీల్లో వర్క్‌షాప్

భీమునిపట్నం: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ యు.మాణిక్యంనాయుడు తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో వెలుగులోకి రాని స్వాతంత్ర సమరయోధులు, చారిత్రక కట్టడాలు, చారిత్రక వ్యక్తులు, విశేషమైన సంస్కృతి మొదలైన అంశాలకు సంబంధించిన గొప్పదనంపై డిస్ట్రిక్ట్ రెపోజిటరీ తయారుచేస్తారని చెప్పారు. దీనికి సంబంధించిన శిక్షణ జరుగుతుందని, ఇందులో కళాకారులు, రచయితలు, ఉపాధ్యాయులు పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తిగలవారు కార్యక్రమ కో-ఆర్డినేటర్ షేక్ అల్లావుద్దీన్‌ను 98859 41559 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.